
మా కలం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
Dr. DAMA VIJAYKUMAR B.A., LLB
EDITOR
SWARNA SAGARAM TELUGU DAILY
AP State General Secretary
MALAMAHANADU
AP State Joint Secretary
National Consumer Right Commission
Founder & Chairman
Swarna Sagaram Foundation
9440352036
9666038944
vkdvijay09@gmail.com



మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 06 | పేజీలు : 71 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | బుధవారం 12 మార్చి 2025 | వెల : 2-00


# తప్పు చేస్తే తాట తీస్తాం

- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించం: సీఎం
- రౌడీలు, ఫ్యాక్షనిస్టులు అనే మాటే వినబడకూడదు
- ఆడబిడ్డల జోలికొస్తే అదే చివరి రోజవుతుంది
- మహిళలకు రక్షణగా 'శక్తి' యాప్ ప్రారంభించాం
- గంజాయి, డ్రగ్స్‌పై 'ఈగల్' యుద్ధం ఆపేది లేదు
- నేరస్థులకు కూటమి ప్రభుత్వం సింహస్వప్నమే
- శాసనసభలో సీఎం చంద్రబాబు హెచ్చరికలు



**స్వర్ణసాగరం అమరావతి**

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణలో గత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు తలెత్తాయని, ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని చెప్పారు. మంగళవారం శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన మాట్లాడారు. ప్రజలు భయం లేకుండా సంతోషంగా జీవించాలంటే శాంతిభద్రతలను కాపాడటం చాలా ముఖ్యమని తెలిపారు. తమ ప్రభుత్వంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, తప్పు చేసినవారి తీట తీస్తామని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డల జోలికి వస్తే అదే చివరిరోజు అవుతుందని స్పష్టం చేశారు. 'వైసీపీ ప్రభుత్వంలో నేను, మీరు, అందరమూ బాధితులమే. డ్రగ్స్, గంజాయి వినియోగం విపరీతంగా పెరిగింది. బాధ్యత గల ప్రతిపక్షంగా ఆందోళన చేస్తే.. తిరిగి టీడీపీ కార్యాలయంపై దాడి చేశారు. ఇంత దుర్మార్గాన్ని నా రాజకీయ జీవితంలో చూడలేదు. శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపైనా ఉంది. రాజకీయాల ముసుగులో నేరాలు, ఘోరాలకు పాల్పడతామంటే ఈ ప్రభుత్వంలో సాగదు. శాంతిభద్రతలను పరిరక్షించే పోలీసులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. ఉదాశీనంగా వ్యవహరిస్తే పోలీసుల పట్ల కూడా కఠినంగా వ్యవహరిస్తాం' అన్నారు. సీఎం ఇంకా ఏమన్నారంటే..

**ప్రజలు కూడా సహకరించాలి**

రాష్ట్రంలో గంజాయి సాగు చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడితే ఊరుకునేది లేదు. డ్రోన్ పెట్రోలింగ్‌తో గంజాయి సాగును గుర్తిస్తాం. ఒక్క ఎకరాలో కూడా గంజాయి పండించడానికి వీల్లేదు. వ్యాపారుల చేతుల్లో కీలుబొమ్మలుగా మారి గంజాయి పండించే అమాయకులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పిస్తాం. తల్లిదండ్రులు కూడా గంజాయికి అలవాటుడిన తమ పిల్లల్ని జాగ్రత్తగా కంట్రోల్ చేయాలి. గత ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయిపై కనీసం ఒక్కసారైనా సమీక్ష చేసిన పాపాన పోలేదు. అసెంబ్లీలో కూడా చర్చించలేదు. చివరికి పోలీసు వాహనాలకు పెట్రోలు కూడా ఇవ్వని పరిస్థితి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితులను చక్కదిద్దుతున్నాం. రాష్ట్రంలో గంజాయి సాగు, డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టేందుకు 'ఈగల్' ద్వారా ఇప్పటికే యుద్ధాన్ని ప్రారంభించాం. దీనిని ఆపేది లేదు.

**ఆడబిడ్డల జోలికొస్తే అదే గతి**

సోషల్ మీడియాలో విచ్చలవిడితనం పెరిగిపోయింది.

- మిగతా 2లో



## రైలు హైజాక్

- పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్‌లో ఘటన
- రైల్లో 500 మందికి పైగా ప్రయాణికులు
- క్వెట్టా నుంచి పెషావర్ వెళ్తున్న జాఫర్
- ఎక్స్‌ప్రెసను హైజాక్ చేసిన బలూచ్ ఆర్మీ
- రైలుపై తొలుత కాల్పులు జరిపిన సాయుధులు..
- పలువురికి గాయాలు
- పౌరులను వదిలేసి.. భద్రతా సిబ్బంది
- సహా 214 మందిని బంధించిన బీఎల్‌ఏ
- సైనిక చర్య చేపడితే అందర్నీ చంపేస్తాం
- జైళ్లలో ఉన్న బలూచ్ ఉద్యమకారులను
- 48 గంటల్లోగా వదిలేయాలి
- పాక్ సర్కారుకు బీఎల్‌ఏ అల్టిమేటం హెలికాప్టర్లు,
- డ్రోన్లతో పాక్ ఆపరేషన్
- 80 మందిని విడిపించినట్లు వార్తలు
- 150 మందికి పైగా సైనికుల దుర్మరణం
- మాజీ ఎంపీ అబ్దుల్ ఖదీర్ వెల్లడి

## డీలిమిటేషన్ వ్యతిరేక సదస్సుకు బిజెడి



**భువనేశ్వర్** : లోక్‌సభ స్థానాల పునర్విభజన (డీలిమిటేషన్)ను వ్యతిరేకిస్తూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ నేతృత్వంలో చెన్నరులో ఈ నెల 22న డిఎంకె నిర్వహించనున్న సదస్సుకు ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ నేతృత్వంలోని బిజు జనతా దళ్ (బిజెడి) హాజరు కానుంది. ఈ మేరకు డిఎంకె నాయకులు దయానిధి మారన్, తమిళనాడు ఐటిశాఖ మంత్రి టిఆర్‌బి రాజాజా భువనేశ్వర్ వెళ్లి నవీన్ పట్నాయక్‌ను ఆహ్వానించగా అందుకు ఆయన సమ్మతించారు. ఈ విషయాన్ని బిజెడి ఉపాధ్యక్షులు దేబీ ప్రసాద్ మిశ్రా తెలిపారు. డీలిమిటేషన్ సమస్య పట్ల తమ పార్టీ కూడా ఆందోళన వ్యక్తం చేస్తోందని, 22న జరిగే సమావేశానికి నవీన్ పట్నాయక్ హాజరవుతారని పేర్కొన్నారు.



## అమరావతిలో 6,473 వేల కోట్లతో పనులు

- మూడేళ్లలో నిర్మాణాల పూర్తికి ప్రణాళికలు
- రెండేళ్లలో ప్రధాన రోడ్లు పూర్తి
- రాజధానిలో 31 సంస్థలకు భూములు
- ఆర్-5లో సెంటు భూమి తీసుకున్న వారికి వేరే చోట భూమి: మంత్రి నారాయణ
- 39 వేల కోట్ల విలువైన 63 పనులకు టెండర్లు
- అసెంబ్లీలో మంత్రి నారాయణ వెల్లడి



## వర్గీకరణపై సిఎస్‌కు నివేదిక

### సమర్పించిన ఏకసభ్య కమిషన్

**స్వర్ణసాగరం అమరావతి**

ఎస్‌సి వర్గీకరణపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించిన సీనియర్ ఐఎఎస్ అధికారి అధ్యక్షతన నియమితులైన ఏకసభ్య కమిషన్ రాజీవ్ రంజన్ మిశ్రా తన నివేదికను మంగళవారం సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్‌కు అందచేశారు. గత నవంబరు 15 ప్రభుత్వం కమిషన్‌ను నియమించగా నవంబరు 27న కమిషన్ బాధ్యతలు స్వీకరించింది. మూడు నెలల పాటు 13 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించి ప్రజాభిప్రాయసేకరణ చేశారు. వివిధ సంఘాల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పలు సిఫార్సులతో తుది నివేదికను మంగళవారం సమర్పించారు.

## విద్యా వ్యవస్థను నాశనం చేశారు

- విద్యార్థులకు 4వేల కోట్లకు పైగా బకాయిలు
- ఇంటర్ పుస్తకంలో జగన్, లక్ష్మీపార్వతి సందేశాలు
- విద్యారంగాన్ని తిరిగి గాడిలో పెడతాం: లోకేశ్



**స్వర్ణసాగరం అమరావతి**

రాష్ట్రంలో విద్యా వ్యవస్థను తిరిగి గాడిలో పెడతామని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. దేశంలో ఏపీ మోడల్ విద్యా విధానాన్ని నంబర్ వన్ చేయడమే తమ లక్ష్యమన్నారు. విద్యా వ్యవస్థపై మంగళవారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. 'వైసీపీ ప్రభుత్వంలో 12లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. జీవో 117 వల్ల ఏకోపాధ్యాయ పాఠశాలలు 12,512కు చేరాయి. విద్యార్థుల డ్రాపౌట్ రేటు 12.5 శాతానికి పెరిగింది. 47వేల మంది బాలికలు విద్యకు దూరమయ్యారు. రాష్ట్రంలో పాఠశాల విద్య ఎంత దారుణంగా దిగజారిపోయిందో నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే, అసర్ నివేదికలు బహిర్గతం చేశాయి. పాఠశాలల్లో 45 రకాల యాప్‌లు పెట్టి గందరగోళం చేశారు. ఉపాధ్యాయులను మద్యం షాపుల వద్ద నిలబెట్టారు. టాయిలెట్ల ఫొటోలు తీయించారు. నాడు-నేడు పనులను మధ్యలోనే వదిలేశారు. మొదటి దశ పనులు పూర్తి చేయడానికే ఇంకా రూ.880 కోట్లు కావాలి' అని లోకేశ్ చెప్పారు. వైసీపీ హయాంలో బొమ్మల పిచ్చి ముదిరిపోయిందని చెబుతూ.. 'విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, బ్యాగులు, బెల్టులు, డిక్షనరీలు అన్నిటిపైనా జగన్ ఫొటోలు, పేర్లు రాసుకున్నారు. చివరికి పిల్లలకు ఇచ్చే గుడ్లపై వైఎస్ఆర్ పేరు రాశారు. చిక్కీలపై జగన్ ఫొటోలు వేసుకోవడం వారి బొమ్మల పిచ్చికి పరాకాష్ఠ. ఇంటర్మీడియట్ బోటనీ పుస్తకంలో జగన్, లక్ష్మీపార్వతి సందేశాలు పెట్టారు. మొత్తం ఎనిమిది పేజీలు సందేశాలకే కేటాయించారు. అవి తొలగిస్తే రూ.30లక్షలు మిగిలాయి.

- మిగతా 2లో

## ప్రధాని మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం

- పార్లమెంట్ సమావేశాలు వదిలి.. విదేశీ టూర్లా.. : ప్రతిపక్షాలు



**స్వర్ణసాగరం పోర్ట్‌లూయిస్ :**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మారిషస్ అత్యున్నత పురస్కారం దక్కింది. తమ దేశ అత్యున్నత పురస్కారం "ది గ్రాండ్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ది స్టార్ అండ్ కీ ఆఫ్ ది ఇండియన్ ఓషన్"ను మోడీకి ఆ దేశ ప్రధాని నవీన్ రామ్‌గులాం ప్రకటించారు. ఈ గౌరవాన్ని దక్కించుకున్న తొలి భారత ప్రధానిగా మోడీ ఘనత సాధించారు. మారిషస్ పర్యటనలో ఉన్న మోడీ.. ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం, ఆయన సతీమణి వీణా రామ్‌గులాంలకు 'ఓవర్సీస్ సిటిజన్‌షిప్ ఆఫ్ ఇండియా (ఓసీఐ)' కార్డులు ప్రకటించారు. పర్యటనలో భాగంగా అక్కడున్న భారతీయులతో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "పదేండ్ల క్రితం సరిగ్గా ఇదే రోజున మారిషస్‌కి వచ్చాను. అప్పటికీ హొలీకి పది రోజులే ఉంది. ఈ సారి హొలీ రంగులను నాతో పాటు భారత్‌కు తీసుకెళ్తా. ఈ ప్రాంతానికి వస్తే నా సొంత ప్రదేశంలా అనుభూతి కలుగుతుంది. మనమంతా ఒకే కుటుంబం" అంటూ ప్రసంగించారు. అనంతరం.. తనను అత్యుత్తమ పురస్కారంతో సత్కరించిన మారిషస్ ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు.

మంగళవారం ఉదయం మారిషస్ చేరుకున్న ప్రధాని మోడి అక్కడి ప్రవాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. రెండు రోజుల పాటు మోదీ ఈ పర్యటన చేపట్టనున్నారు. ఆ దేశ జాతీయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు.

కాగా, పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు ప్రధాని విదేశీ పర్యటనలకు వెళ్లడమేంటని ప్రతిపక్షాలు నిలదీస్తున్నాయి.

# తప్పు చేస్తే తాట తీస్తాం

-మొదటిపేజీ తరువాయి

వ్యక్తిగత దూషణలతో ఆడబిడ్డలు తలెత్తుకుని తిరగలేని విధంగా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. ప్రేమ పేరుతో అమ్మాయిలను ఇబ్బందులు పెడుతున్నారు. ఆడబిడ్డల జోలికొస్తే వారికి అదే చివరి రోజవుతుంది. గతంలో ఇలాగే దాచేపల్లిలో ఒక అమ్మాయిపై అఘాయిత్యానికి పాల్పడిన నేరస్థుడిని పట్టుకోవడానికి 10 టాస్క్‌ఫోర్స్ బృందాలు ఏర్పాటు చేశాం. ఇక తప్పించుకోలేనని భావించి నాలుగో రోజు అతనే ఆత్మహత్య చేసుకుని చనిపోయాడు. ఆడబిడ్డల జోలికొస్తే ఎవరికైనా ఇదే గతి పడుతుంది. ఆడబిడ్డలకు రక్షణగా నిన్ననే శక్తి యాప్‌ను ప్రారంభించాం. ఆడపిల్లలందరూ ఆ యాప్‌ను తమ సెల్‌ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆపద సమయంలో ఆ యాప్ ద్వారా సమాచారం అందిస్తే 6 నుంచి 9 నిమిషాల్లోనే పోలీసులు వస్తారు. ఇలాంటి ఫిర్యాదులు నమోదైన తర్వాత బాధితులకు ఏదైనా జరిగితే.. దానికి పోలీసులు బాధ్యత వహించాల్సి ఉంటుంది. దీనిపై అందరికీ అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యేలపై కూడా ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నేరస్థులకు 2, 3 నెలల్లోనే శిక్ష పడే పరిస్థితిని తీసుకువచ్చాం. సైబర్ నేరాలను అరికట్టేందుకు 26 సైబర్ పోలీసుస్టేషన్లు ఏర్పాటు చేస్తున్నాం. రాష్ట్రంలో గత ప్రభు త్వం సృష్టించిన భూ సమస్యలు భయంకరంగా ఉన్నాయి. భూ ఆక్రమణలు, కబ్జాలకు పాల్పడేవారు భయపడేలా త్వరలోనే ల్యాండ్ గ్రాబింగ్-2024 చట్టాన్ని తీసుకురానున్నాం.



**హత్యా రాజకీయాలకు పాల్పడలేదు**

వైఎస్ వివేకా హత్య కేసులో ఆరుగురు సాక్షులు చనిపోవడం ఆలోచించాల్సిన అంశం. 2019లో నేను సీఎంగా ఉండగానే వివేకా హత్య జరిగింది. ఆయన గుండెపోటుతో చనిపోయారని ఆ రోజు ఉదయమే వాట్సాప్ మెసేజ్ వచ్చింది. నేను కూడా నిజమని నమ్మేశాను. నేరస్థులు ఏవిధంగా ట్రాప్‌లో పడేస్తారనడానికి ఇదొక ఉదాహరణ. నేను హత్యా రాజకీయాల మరక అంటకుండా 40ఏళ్లు రాజకీయాలు చేశాను. హత్యా రాజకీయాలు చేసినవారికి వ్యతిరేకంగా పోరాడి ప్రజాక్షేత్రంలో శిక్ష పడేలా చేసి.. వారిని రాజకీయాల్లో లేకుండా చేశానే తప్ప నేనెప్పుడూ హత్యా రాజకీయాలు చేయలేదు' అని చంద్రబాబు వివరించారు.

# రైలు హైజాక్

-మొదటిపేజీ తరువాయి

స్వర్ణసాగరం కరాచీ

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్‌లో వేర్పాటువాదులు రైలును హైజాక్ చేశారు. 9 బోగీలతో, 500 మందికి పైగా ప్రయాణికులతో క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పెషావర్‌కు వెళ్తున్న జాఫర్ ఎక్స్‌ప్రెసను మంగళవారం సాయుధులైన దుండగులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ మార్గంలో 17 సొరంగాలు ఉంటాయని పాక్ రైల్వే అధికారులు తెలిపారు. 8వ నంబరు టన్నెల్ వద్ద వారు రైలును అడ్డుకున్నారని చెప్పారు. తొలుత సాయుధ దుండగులు రైలుపై భారీస్థాయిలో కాల్పులు జరిపారని బలూచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి షాహిద్ రిండ్ వెల్లడించారు. పలువురు ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తోందన్నారు. ఈ ఘటనకు తామే బాధ్యులమని బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) ప్రకటించింది. బీఎల్‌ఏ తీవ్రవాదులు రైల్వే ట్రాక్‌ను పేల్చివేయడంతో జాఫర్ ఎక్స్‌ప్రెస్ నిలిచిపోయింది. వెంటనే వారు రైలుపై కాల్పులు జరిపి తమ నియంత్రణలోకి తెచ్చుకున్నారు. ఈ దాడిలో 30 మంది పాక్ సైనికులు మరణించినట్లు బీఎల్‌ఏ వెల్లడించింది.

రైల్లో ఉన్న మహిళలు, వృద్ధులు, చిన్నారులు.. ప్రధానంగా బలూచిస్థాన్‌కు చెందిన వారిని వదిలిపెట్టి, వారిని సురక్షిత మార్గాల్లో గమ్యస్థానాలకు పంపినట్లు తెలిపింది. ప్రస్తుతం 214 మంది (ఇందులో 100 మందికిపైగా పాక్ భద్రతా సిబ్బంది) బందీలుగా ఉన్నట్లు తెలిపింది. తమపై ఏదైనా సైనిక చర్యకు ప్రయత్నిస్తే.. బందీలందరినీ చంపేస్తామని బెదిరించింది. ఘటనా స్థలానికి సహాయక, భద్రతా సిబ్బంది చేరుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. పాక్ ఆర్మీ సిబ్బంది, వైద్యులతో ఎమర్జెన్సీ రైలును పంపినట్లు అధికారులు తెలిపారు. బందీలను కాపాడేందుకు సైనిక చర్య ప్రారంభించామని, చివరి ఉగ్రవాదిని మట్టుబెట్టేవరకు ఇది కొనసాగుతుందని భద్రతా బలగాలు వెల్లడించాయి. హెలికాప్టర్లు, డ్రోన్లతో బాంబు దాడులకు దిగినట్లు సమాచారం. అయితే భద్రతా బలగాలు వైమానిక దాడులను ఆపకపోతే బందీలను చంపేస్తామని బీఎల్‌ఏ హెచ్చరించింది. ఇదిలా ఉండగా పాక్‌కు చెందిన మాజీ ఎంపీ అబ్దుల్ ఖదీర్ బలూచ్ ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ.. బందీలను విడిపించేందుకు బీఎల్‌ఏతో పోరాటానికి దిగిన పాక్ సైనికుల్లో 150 మందికి పైగా మరణించినట్లు చెప్పారు.జైళ్లలో ఉన్న బలూచిస్థాన్ ఉద్యమకారులందరినీ విడిచిపెట్టాలని బీఎల్‌ఏ డిమాండ్ చేసింది. వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని పాక్ ప్రభుత్వానికి స్పష్టం చేసింది. 214 మంది బందీల్లో పాకిస్థాన్‌కు చెందిన మిలిటరీ, పారామిలిటరీ, పోలీస్, నిఘా అధికారులు ఉన్నట్లు తెలిపింది. 48 గంటల్లోగా బలూచిస్థాన్ రాజకీయ ఖైదీలు, ఇతర ఉద్యమకారులను విడిచిపెట్టకపోతే బందీలందరినీ చంపేస్తామని హెచ్చరించింది.



**వేర్పాటువాదుల వరుస దాడులు..**

బలూచిస్థాన్ వేర్పాటువాదులు పాక్‌లో వరుసగా దాడులకు పాల్పడుతున్నారు. పోలీస్ స్టేషన్లు, రైల్వే మార్గాలు, వాహనాలపై దాడులు చేస్తున్నారు. గత నవంబరులో క్వెట్టా రైల్వే స్టేషన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడిలో 26 మంది మరణించారు. 62 మంది గాయపడ్డారు. బలూచిస్థాన్ ప్రావిన్స్‌కు ఇరాన్, అఫ్ఘానిస్థాన్ సరిహద్దులుగా ఉన్నాయి. బలూచ్ ప్రజల స్వయం నిర్ణయాధికారం, పాకిస్థాన్ నుంచి స్వాతంత్ర్యం కోరుతూ బీఎల్‌ఏ 2000 సంవత్సరం ప్రారంభం నుంచి పాక్ సైన్యంపై దాడులకు పాల్పడుతోంది. పాక్‌తో పాటు అమెరికా, యూకేలు బీఎల్‌ఏను ఉగ్ర సంస్థగా ప్రకటించాయి. చైనా చేపట్టిన చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపెక్) బలూచిస్థాన్ గుండా వెళ్తుండడం ఈ దాడులకు ప్రధాన కారణం. ఆర్థిక వృద్ధికి సీపెక్ తోడ్పడుతుందని పాకిస్థాన్ పేర్కొంటుండగా.. తమ ప్రాంత వనరులను కొల్లగొట్టడానికి ఇదో ఎత్తుగడ అని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**80 మంది బందీలను విడిపించాం**

జాఫర్ ఎక్స్‌ప్రెసలో బీఎల్‌ఏ చెరలో ఉన్న వారిలో 80 మందిని విడిపించినట్లు బలూచిస్థాన్ ప్రభుత్వ అధికార ప్రతినిధి షాహింద్ రింద్ తెలిపారు. రైల్లోని ఒక బోగీ నుంచి 43 మంది పురుషులు, 26 మంది మహిళలు, 11 మంది చిన్నారులను రక్షించినట్లు వెల్లడించారు. రైలు ఇంకా టన్నెల్‌లోనే ఉందని, భద్రతా బలగాలకు బీఎల్‌ఏ ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరుగుతున్నాయని చెప్పారు. రైల్లో ఇంకా 400 మంది వరకు ప్రయాణికులు ఉన్నారన్నారు.

# విద్యా వ్యవస్థను నాశనం చేశారు

-మొదటిపేజీ తరువాయి

అందుకే ఈ ప్రభుత్వంలో రాజకీయ నేతల ఫొటోలు వేయకూడదని నిర్ణయం తీసుకున్నాం. విద్యా కానుక, చిక్కీలు, గుడ్లలో రాబోయే ఐదేళ్లలో రూ.వెయ్యి కోట్లు మిగులుతాయి. పైగా గత ప్రభుత్వం పెట్టిన గుడ్లు, చిక్కీల బకాయిలు మేమే చెల్లించాం' అని లోకేశ్ చెప్పారు.

**సంస్కరణలు తీసుకొస్తున్నాం**

'జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకొస్తాం. తరగతికి ఒక టీచర్‌ను ఇచ్చేలా మోడల్ ప్రైమరీ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నాం. కేజీ టూ పీజీ మొత్తం కరిక్యులమ్ మారుస్తాం. పిల్లల బ్యాగుల బరువు తగ్గించేందుకు సెమిస్టర్ల వారీగా పుస్తకాలు ముద్రిస్తున్నాం. ఉపాధ్యాయ బదిలీలకు చట్టం చేస్తున్నాం. ఈ నెలలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీచేస్తాం.' అని లోకేశ్ అన్నారు. పాఠశాలల్లో పెండింగ్ పనులను ఈ ఏప్రిల్‌లో ప్రారంభించి, వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. నో బ్యాగ్ డే ప్రవేశపెట్టిన మంత్రి లోకేశ్‌కు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందనలు తెలిపారు. పాఠశాలల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోళ్ల లలితకుమారి కోరారు. వైసీపీ ప్రభుత్వం విద్యాశాఖకు ఏమీ చేయలేదని గౌతు శిరీషా ఆరోపించారు. పాఠశాలల్లో టీచర్ పోస్టులు భర్తీ చేయాలని పల్లె సింధూరరెడ్డి కోరారు.

**అంగన్‌వాడీ కేంద్రాలను నిర్మిస్తాం: సంధ్యారాణి**

రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి చెప్పారు. అసెంబ్లీల్లో ఎమ్మెల్యే కూన రవికుమార్, పల్లె సింధూరరెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. రాష్ట్రంలో 2014 -19 మధ్యలో 12,496 అంగన్‌వాడీ భవనాలను మంజూరు చేశామని, అందులో 6,161 భవనాలను పూర్తి చేశామని చెప్పారు.

**త్రిభాషా విధానంపై రాజకీయం సరికాదు: లోకేశ్**

త్రిభాషా విధానంపై రాజకీయం చేయడం సరికాదని మంత్రి లోకేశ్ అన్నారు. మాతృభాష పరిరక్షణపై అసెంబ్లీలో ఎమ్మెల్యేలు చేసిన సూచనలపై ఆయన స్పందించారు. 'సరిహద్దు జిల్లాల్లో కన్నడ, ఒడియా, ఉర్దూ, తమిళం భాషలను నా దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై నేను దృష్టి పెట్టాలి. మాతృభాష అనేది చాలా కీలకం. అనవసరంగా పక్క రాష్ట్రాల్లో అపోహలు సృష్టిస్తున్నారు. కేంద్ర మంత్రిని కలిసినప్పుడు కూడా మాతృభాషను మర్చిపోవద్దని చాలా స్పష్టంగా చెప్పారు. త్రిభాషా విధానం తీసుకొచ్చారు. అందులో తప్పు లేదు. ఈరోజు పిల్లలు జర్మన్, జపనీస్ నేర్చుకోవాలనుకుంటున్న యుగంలో.. త్రిభాషా విధానంపై కావాలని రాజకీయం చేయడం సరికాద'న్నారు.

జగన్ దెబ్బకు అమర్‌రాజా వెళ్లిపోయింది

**ప్రతి ఎమ్మెల్యే పెట్టుబడుల కోసం కృషి చేయాలి: లోకేశ్**

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దెబ్బకు రాష్ట్రానికి ఆదాయపు పన్ను చెల్లిస్తున్న అమర్‌రాజా బ్యాటరీస్ హైదరాబాద్‌కు తరలిపోవడం తనను చాలా బాధిస్తున్నదని మంత్రి నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పెట్టుబడిదారులను కష్టాలు పెట్టిందని, కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ముందుకు వెళుతోందని చెప్పారు. మంగళవారం శాసనసభలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ పరిశ్రమలు, ఐటీ రంగంలో పెట్టుబడులు రాబట్టేందుకు ఎమ్మెల్యేలంతా సహకరించాలని కోరారు. అసెంబ్లీ, మండలిలోని అధికార, ప్రతిపక్ష సభ్యులంతా పెట్టుబడులను ఆహ్వానించేందుకు కృషి చేయాలన్నారు. విశాఖపట్నం కేంద్రంగా సాఫ్ట్‌వేర్ రంగంలో పెట్టుబడులు తీసుకువస్తామని చెప్పారు. విశాఖలో ఏఐ ఆధారిత ఐటీని అభివృద్ధి చేస్తామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీ వ్యాలీని విశాఖలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఎమ్మెల్యేలంతా తమ నియోజకవర్గాల్లో పెట్టుబడులను రాబట్టేందుకు ప్రయత్నించాలన్నారు.

**'పిల్లల' కోసం ఎమ్మెల్యేలతో కమిటీ**

శారీరక, మేధో వైకల్యం ఉన్న పిల్లలకు ఎలాంటి విద్య అందించాలి అనే అంశం, భవిత సెంటర్లలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యేలతో కమిటీ ఏర్పాటు చేస్తామని లోకేశ్ తెలిపారు. సుందరపు విజయ్‌కుమార్ అడిగిన ప్రశ్నకు లోకేశ్ సమాధానమిస్తూ.. రాష్ట్రంలో 679 భవిత సెంటర్లు ఉన్నాయని, 41,119 మంది ప్రత్యేక అవసరాలున్న పిల్లలు వాటిలో రిజిస్టర్ అయ్యారని తెలిపారు. భవిత సెంటర్లలో ఆధునిక టెక్నాలజీని తీసుకురావాలని, స్పెషల్ పిల్లలు వాళ్ల కాళ్ల మీద వాళ్లు నిలబడేలా చూడాలని విజయ్‌కుమార్ కోరారు.

**అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ ఏర్పాటు చేస్తాం**

పూర్వపు ఆంధ్రప్రదేశ్ ప్రాచీన పత్ర భాండాగారం రక్షణపై ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అడిగిన ప్రశ్నకు లోకేశ్ బదులిస్తూ.. రాష్ట్ర చరిత్రకు సంబంధించిన ఆర్కైవ్స్, ఓరియంటల్ లైబ్రరీ, జిల్లా గెజిట్స్‌కు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. సెంట్రల్ లైబ్రరీకి అమరావతిలో భూమి కేటాయించాలని సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణను కోరగా, అంగీకరించారని చెప్పారు.

## విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ కిట్లు పంపిణీ



స్వర్ణసాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి మండలంలోని పల్లం జడ్పీ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ కిట్లను పులి శ్రీకాంత్ పంపిణీ చేశారు. మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని పల్లం పంచాయతీలో మీ జడ్పీ హైస్కూల్లో 1998 -2000 విక్రమ్ బ్యాచ్ తరఫున మరోసారి పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ ఇట్లు పంపిణీ చేశారు. విద్యార్థులకు రైటింగ్ మెటీరియల్స్ రైటింగ్ పాడ్, పెన్, పెన్సిల్, షాప్నర్ ,ఎరేజర్, స్కేల్, సామాగ్రి దాదాపు 110 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పులి శ్రీకాంత్ మాట్లాడుతూ, విద్యార్థులు పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి ఉత్తీర్ణత సాధించి. తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తీసుకురావాలని కోరుకున్నారు. విద్య తోనే ఎన్నో పదోన్నతులు సాధ్యమని చెప్పుకొచ్చారు. సంపదలోకల్లా గొప్ప సంపద విద్య ఒక్కటే., దొంగతనం చేయలేని గొప్ప సంపద విద్య. ఒక్కటే, కాబట్టి ప్రతి ఒక్కరు విద్యావంతుల వుదాం దేశాన్ని విజయ పదములో ముందుకు నడుపుదాం అని ఆయన అన్నారు.... ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తీగల ఆనంద, ఉపాధ్యాయులు కె వి బాబు విజయ్ శేఖర్, రామచంద్రయ్య పుష్ప వాణి, రామ సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అనాధీనం భూముల్లో అక్రమ కట్టడాలు అనుమతి లేదు

హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన తాహాశీల్దార్

ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఓ ప్రభుత్వ ఉద్యోగి




స్వర్ణసాగరం -శ్రీకాళహస్తి

ప్రభుత్వ ఉద్యోగి ప్రభుత్వ భూమిని ఆక్రమించారు.. ఆయన అధికారాన్ని అధికారులను అడ్డుపెట్టుకొని ప్రభుత్వ భూమిని ఆక్రమించారు.. ఆయనది ఆ మండలము కాదు ఆ పంచాయతీ కాదు. ఏ మండలం అయితే నాకేం నేను అధికారి నేను చెప్పిందే వినాలి. నా మాటే శాసనం అది డీకేటి భూమైతే ఏమి పోరంబోకు భూమైతే ఏమి ఏ భూమైన నేను అనుకుంటే నాకు ఇవ్వాల్సిందే లేదంటే లాక్కుంటా అన్న చందాన అధికారి వ్యవహరిస్తూ ప్రభుత్వ భూములను చూసి మరి ఆక్రమిస్తాడట.. వివరాల్లోకెళితే...తొట్టంబేడు మండలం చిట్టత్తూరు రెవెన్యూ లెక్క దాఖలా డీకేటి భూములు 1500 ఎకరములు ఉన్నాయి. ఈ భూములు, శ్రీకాళహస్తి పట్టణానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉండడంతో, స్థానికులు కాకుండా, శ్రీకాళహస్తి తిరుపతి, తిరుత్తని, చిత్తూరు, ఇతర ప్రాంతాల వారు కన్నేసి, అనాధీనం భూముల్లో అక్రమ కట్టడాలు కడుతుంటే గత ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తూ భూముల పందారం చేసింది నేడు కూటమి ప్రభుత్వ హయాంలో వచ్చిన అధికారులు ఈ అక్రమాలను గుర్తించి హెచ్చరిక బోర్ధంలను ఏర్పాటు చేస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం తొట్టంబేడు తాసిల్దార్ మధుసూదన్ రావు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ నాగరాజు వీఆర్వో వీఆర్ఏలు కలిసి ఈ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. తాసిల్దార్ మధుసూదన్ రావు మాట్లాడుతూ చిట్టత్తూరు రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూముల్లో అనుమతులు లేకుండా ఎవరైనా అక్రమంగా భూముల్లోకి ప్రవేశిస్తే చట్ట రిత్యా చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

## చావా చిత్రాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు



స్వర్ణసాగరం శ్రీకాళహస్తి

విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి ఆధ్వర్యంలో ఛత్రపతి శంభాజీ మహారాజ్ బలిదాన్ దివస్ పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణంలో ఉన్న ఆర్ఆర్ పిక్చర్ ప్యాలస్‌లో ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చావా చిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి సంయోజక్ శశాంక్ మాట్లాడుతూ శంభాజీ మహారాజ్ యొక్క జీవితాన్ని వారి త్యాగాని ప్రజలందరూ గుర్తు పెట్టుకొని దేశ భక్తులుగా మారాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్.బీజేపీ పూర్వ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప బజరంగ్దళ్ గూడూరు జిల్లా అధ్యక్షులు శాండీల్య, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పాడిరి సుబ్రహ్మణ్యంగ సతీష్, కిషోర్, సురేష్, శివ పాల్గొన్నారు.

## భక్తి భావం.. సేవలు అద్భుతం

శ్రీ శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్టు సేవలు విస్తృతం

స్వర్ణసాగరం శ్రీకాళహస్తి

భక్తిభావం నిండిన పంతులు.. నిత్యం దైవ పూజా కార్యక్రమాలు.. మనసంతా ఆ భగవంతుని ఆరాధన.. ఈ పరిస్థితుల్లో భక్తుల సేవలో తరించాలనే ఆలోచన సేవా ట్రస్టు ఏర్పాటుకు దారితీసింది. ఇదే శ్రీ శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్ట్ .ఈ ట్రస్టు సేవలు పదేళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతూ అందరి మన్ననలు అభినందనలు అందుకుంటున్నాయి. ఈ ట్రస్టుకు చెందిన సభ్యులు నీలకంఠ గురుకుల్, వారి కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, ఈ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకెళుతున్నారు. ప్రతియేటా ముక్కంటి బ్రహ్మోత్సవాలు శ్రీకాళహస్తీశ్వరుని కైలాసగిరి ప్రదక్షిణకు వేలాదిగా తరలివచ్చే భక్తజనులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఒక్కో ఏడాది ఒక్కో విధంగా సేవలు అందిస్తున్నారు.ఓ సారి మజ్జిగ పంపిణీ చేస్తే మరో సారి బెల్లం పానకం.. ఇంకో సారి ఆహారం ఇలా ట్రస్టు సేవలను భక్తి భావంతో నిర్వహిస్తున్నారు. అంతేకాదు పండుగలు, పౌర్ణమి, అమావాస్య వంటి రోజుల్లోనూ వీరి సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. నిత్యం దైవ పూజలు, ఆరాధనలు, భక్తులకు అన్న ప్రసాదాలు, తిరకలేని రోజువారి జీవితంలో కూడా అలుపెరగని విధంగా భక్తి భావంతో శ్రీ శివశక్తి సేవా చారిటబుల్ ట్రస్టు అందిస్తున్న సేవలు అద్భుతమని పలువురు కొనియాడుతున్నారు. ఇలా భక్తుల సేవే ప్రజాసేవే పరమాత్ముని సేవగా పలు సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నారు. తమ సేవల ద్వారా పలువురి నుంచి అభినందనలు అందుకుంటున్నారు. నిరంతరాయంగా కొనసాగుతున్న ట్రస్టు సేవా కార్యక్రమాల్లో భాగ్యస్వాములు కావాలనుకునే దాతలు విరివిగా విరాళాలు అందించ వచ్చునని తెలిపారు. విరాళాలు అందించే దాతలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఆదయ పన్ను శాఖ నిబంధనల ప్రకారం 80జీ కింద పన్ను రాయితీ అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

# తడి చెత్త పొడి చెత్త పై అవగాహన సదస్సు ..ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసులు







**పూతలపట్టు స్వర్ణ సాగరం మార్చి 11**

తడి చెత్త పొడి చెత్త పై అవగాహన కార్యక్రమం మండల పరిధిలో గల తేనెపల్లి గ్రామపంచాయతీ వేపనపల్లి గ్రామ పంచాయతీ కొత్తకోట కమ్మగట్టపల్లి చిట్టురాల గ్రామప ంచాయతీ నందు దండోర వేసి డ్వాక్రా సంఘాలకు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి పాల్గొన్న ఈవోపీఆర్డి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన ఎస్ డబ్ల్యూ పిసి నందు తడి చెత్త పొడి చెత్త వేరు చేయు కార్యక్రమం చేపట్టినది వాటి ద్వారా గ్రామ పంచాయతీలకు ఆదాయ ఉత్పత్తి కార్యక్రమం చేపట్టిందన్నారు గ్రామాలలో గ్రామ ప్రజలు గ్రామ పరిసరాల పరిశుభ్రతగా ఉంచుకోవాలన్నారు గ్రామాల పరిశుభ్రత ఉన్నట్లయితే అంటు రాగాలకు గురికాకుండా ఉంటారన్నారు గ్రామాల పరిశుభ్రమే ఆరోగ్యం అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# యువత పోరును విజయవంతం చేయండి -తలమంచి



**తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం మార్చి 11**

వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో బుధవారం నెల్లూరులో నిర్వహించనున్న 'యువత పోరు'ను విజయవంతం చేయాలని కోవెరపాళెం మాజీ సర్పంచ్ వైకాపా నేత తలమంచి సురేంద్రబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కు మెమరాండం ఇచ్చే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండీ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి కక్ష సాధింపులకు ఇచ్చే ప్రాధాన్యతను పక్కనపెట్టి, ఇప్పటికైనా విద్యార్థుల ఆవేదన చూసి పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల12న నిర్వహించనున్నయువత పోరుబాట కార్యక్రమంలో అన్నివర్గాల వారు పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని సురేంద్రబాబు కోరారు.

# యానాదుల స్థితిగతులపై ప్రత్యేక సమావేశం



**నెల్లూరు స్వర్ణ సాగరం మార్చి 11**

నెల్లూరు నగరంలోని జయభారత్ వైద్యశాలలో మంగళవారం యానాదుల స్థితిగతులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్ కు చెందిన స్వామి వివేకానంద కేంద్రం పరిశీలకులు లక్ష్మీనారాయణ పాణిగ్రహి, రవి నాయుడు లకు యానాదుల ప్రధాన సమస్యలను వాటికి కావలసిన పరిష్కార మార్గాలను సూచించారు. ఈ విషయమై వచ్చిన పరిశీలకులు గిరిజన నేతలు వివరించిన సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వాల ద్వారా ఆయా సమస్యలను పరిష్కరించుకునే క్రమంలో ముందుకు పోవాలని సూచించారు ఈ సమావేశంలో గిరిజన నేతలు పొట్లూరి శ్రీనివాసులు, పులి చెంచయ్య రాచగిరి శ్రీనివాసులు కొమరగిరి

దయాకర్ ఏ కుల సుధాకర్ మల్లిక మల్లికార్జున ఏలూరు బుజ్జయ్య మోపూరు వెంకటేశ్వర్లు పులి నాగభూషణం ఏకశిరి లోకసాయి తదితరులు పాల్గొన్నారు

# పాతపాళ్యం సర్పంచ్ పుట్టినరోజు సందర్భంగా పిల్లలకు పూలమొక్కలు అందజేత





**ఐరాల ,మార్చి 11 స్వర్ణ సాగరం**

పాతపాళ్యం సర్పంచ్ లోకేష్ రాయల్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పూల మొక్కలు పంపిణీ. ఐరాల మండలంలోని పాతపాలెం పంచాయతీ సర్పంచ్ లోకేష్ రాయల్ జన్మదిన సందర్భంగా పాతపాలెం స్కూల్లో ఉన్నటువంటి విద్యార్థులకు పూల మొక్కలను అందజేశారు, అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, తోపాటు గుడ్డు, స్వీటు, సేవరి, పిల్లలకు అందజేశారు. అనంతరం ఐరాల నాగవాడ్లపల్లి పంచాయతీ సొంత వద్ద వినయ్ రాయల్ , జనసేన పార్టీ అభిమానుల ఆధ్వర్యంలో భారీ కేకును ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ లోకేష్ రాయల్ కేకును కట్ చేసి అభిమానులకు కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ నాయకులు కార్యకర్తలకు తెలియజేశారు, ఆయన మాట్లాడుతూ 14వ తేదీ పిఠాపురంలో తలపెట్టిన పార్టీ ఆవిర్భవ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఐరాల మండలంలో ని జనసైనికులు నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి భారీ ఎత్తున లోకేష్ జన్మదిన వేడుకలను నిర్వహించారు.

# శ్రీసిటీని పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దేందుకు సుస్థిర చర్యలు

**- నిర్మాణ పనులలో ఎం-సాండ్ వినియోగం, మట్టి పునర్వినియోగంపై మార్గదర్శకాలు**

**శ్రీసిటీ,స్వర్ణ సాగరం మార్చి 11, 2025:**

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (APPCB) ఛైర్మన్ డా. పి. కృష్ణయ్యతో ఇటీవల చర్చల అనంతరం, శ్రీసిటీని మరింత పర్యావరణ హిత నగరంగా తీర్చిదిద్దేందుకు, శ్రీసిటీ యాజమాన్యం తన పారిశ్రామిక భాగస్వామ్యులతో కలిసి స్థిరమైన వనరుల వినియోగ విధానాలను మరింత బలోపేతం చేస్తోంది. "రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్ " అనే వృత్తాకార ఆర్థిక వ్యవస్థ (సర్క్యులర్ ఎకానమీ) మూల సూత్రాల ఆధారంగా పర్యావరణ హాని గణనీయంగా తగ్గించే చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా అన్ని నివాస, వాణిజ్య, పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్మాణ పనులలో నది ఇసుక వాడకానికి ప్రత్యామ్నాయమైన ఎం-సాండ్ (గ్రానైట్ రాళ్లను పొడిచేయడం ద్వారా తయారయ్యే ఇసుక) ను విధిగా 90 శాతం ఉపయోగించాలని, నది ఇసుక వినియోగాన్ని కేవలం 10 శాతానికి పరిమితం చేయాలని నిర్ణయించింది. మరియు, ఫిల్లింగ్ కొరకు బయట మట్టిని కొనుగోలు చేయడం తగ్గించి, ఆయా ప్లాట్లలో తవ్విన మట్టినే ఉపయోగించే విధానాన్ని ప్రోత్సహించనున్నారు. దీనితో పాటు, భూఉపరితలాన్నీ సమర్థవంతంగా నిర్వహించి, వర్షపు నీటి సంరక్షణ, నీటి నిల్వ సమస్యలకు తగు ఉత్తమ పరిష్కారాలు చూపనున్నారు.




శ్రీసిటీ : పర్యావరణ హిత సుస్థిర చర్యలు

శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా. రవీంద్ర సన్నారెడ్డి దీనిపై వ్యాఖ్యానిస్తూ, హరిత నగర లక్ష్యాన్ని సాధించే దిశగా సుస్థిర వనరుల నిర్వహణ మరియు పర్యావరణహిత కార్యకలాపాలను అమలు చేయడంలో శ్రీసిటీ ఎప్పుడూ ముందుందన్నారు. సర్క్యులర్ ఎకానమీ సూత్రాలను అవలంభించడం ద్వారా స్థిరమైన పారిశ్రామిక వృద్ధికి దోహదపడే చర్యలను అమలు చేస్తున్నామని చెప్పారు.

అంతేకాక, పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని పెంపొందించడం, భారీ స్థాయిలో వర్ష జల సంరక్షణ, నీటి పునర్వినియోగం, భూగర్భజల రక్షణ, జీరోవేస్ట్ విధానాల అమలు, పరిశ్రమల పరస్పర సహకార వ్యవస్థ, మొత్తం విస్తీర్ణంలో 40% హరిత పరిసరాలను అభివృద్ధి చేయడం వంటి కార్యక్రమాలు శ్రీసిటీ అభివృద్ధి వ్యూహంలో భాగంగా తాము కొనసాగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.కాలుష్య రహిత ఇంధన (క్లీన్ ఎనర్జీ) వినియోగాన్ని వేగవంతం చేసేందుకు, AG&P పైప్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సి.ఎన్.జి)ను శ్రీసిటీ అందుబాటులోకి తెస్తోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాన్ని అందించే ఈ పద్ధతి వల్ల ఉత్పత్తి నాణ్యత మెరుగుపడటమే కాకుండా, బొగ్గు వాడకంతో ఏర్పడే పొల్యూషన్ బెడదను అరికడుతుంది. పారిశ్రామిక సంస్థలు వీలైనంత త్వరగా సి.ఎన్.జి. కి మారడం ద్వారా ఈ ప్రయోజనాలను అందిపుచ్చుకోవాలని శ్రీసిటీ ఎండీ సూచించారు. ఈ నూతన విధానాల అమలు ద్వారా పారిశ్రామికాభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు మధ్య సమతుల్యతను నెలకొల్పి, ప్రముఖ సుస్థిర పారిశ్రామిక కేంద్రమైన శ్రీసిటీ తన నిబద్ధతను చాటుకుంటోంది.

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# వీరభద్ర స్వామిని దర్శించుకున్న ఎం ఎల్ సి శ్రీపాల్ రెడ్డి



**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 11**

మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీర భద్ర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన ఎం ఎల్ సి పింగళి శ్రీపాల్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మ గౌరవ నినాదం తో జరిగిన ఎన్నికల్లో ఉపాధ్యాయులు,విద్యావంతులు తనను గెలిపించినదుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో విద్యారంగ సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తమ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఎమ్మెల్సీ గా ఎన్నికైన తర్వాత తొలిసారిగా వీరభద్ర స్వామి ఆలయనీకి వచ్చిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి,కి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, పిఆర్ టియు మహబూబాబాద్ జిల్లా అద్యక్షులు సంకా బద్రీనారాయణ, ఉపాధ్యాయసంఘ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు.

# స్పందించినందుకు వందనం సమర్పించిన జూలియన్ రాజు



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 11**

రేణిగుంట జి.ఎం వీధి సర్వీస్ రోడ్డు వద్దగల సమస్యపై అర్జి ఇచ్చిన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు పనులు చేయించిన సర్పంచ్ నగేషం కు ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు జూలియన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. గత వారంలో రోడ్డు సమస్యపై జూలియన్ రాజు పంచాయితీ కార్యదర్శి మనీకి వినతి పత్రం ఇచ్చారు. అందుకు స్పందించిన సర్పంచ్ నగేష్ మంగళవారం కాంక్రీట్తో రోడ్డును స్లోప్ చేసే పనులు చేపట్టారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, హాస్పిటల్ వెళ్లే వాళ్లకు ఇబ్బందికరంగా ఉన్న సమస్యను పరిష్కరించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ చాలా రోజులుగా సమస్య ఉండడంతో ఈ సమస్యను పంచాయితీ దృష్టికి తీసుకొని వెళ్లినట్లు తెలిపారు. రెండు రోడ్లు కలిసే చోట అధికంగా గుంత ఉండడంతో చిన్నపిల్లలు, వృద్ధులు, వాహనదారులు అనేక మంది అనేకసార్లు కింద పడ్డారని తెలిపారు. సమస్యను పరిష్కరించిన సర్పంచుకు మరోసారి స్థానికులు తరపున కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 11**



త్వరలో ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని మంగళవారం డోర్నకల్ తహసీల్దార్ కృష్ణవేణికి డి ఎస్ ఎఫ్ ఐ డోర్నకల్ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు భూక్యా శ్రీకాంత్ పాల్గొని ఆయన మాట్లాడుతూ తెలంగాణలో నూతన జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ప్రాథమిక పాఠశాలలను మూసి వేయరాదని, కాంగ్రెస్ ప్రభుత్వం గత పాలకుల మాదిరిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయొద్దని హితవు పలికారు. ప్రైవేట్ ,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులు దోపిడీని అరికట్టాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో డి ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు బోడ రమేష్, బోడ అనిల్,నరేష్,భూక్యా చంటి,రాజేందర్,సతీష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యపై భర్త హత్యాయత్నం.. పోలీసులకు ఫిర్యాదు

**పెళ్ళకూరు స్వర్ణసాగరం మార్చ్ 11.**

పెళ్లకూరు మండలం టెంకాయతోపు గ్రామ సమీపంలో భార్య లక్ష్మిప్రియపై భర్త హేమంత్ కుమార్ హత్యాయత్నం చేసిన ఘటనపై మంగళవారం బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఎస్సై నాగరాజు సమాచారం మేరకు వివరాలు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన హేమంత్ కుమార్ ఏడాది కిందట కడప జిల్లా, రైల్వే కోడూరుకు చెందిన లక్ష్మీ ప్రియను ప్రేమించి పెద్దలను ఎదిరించి ప్రేమ వివాహం చేసుకున్నాడు. హేమంత్ కుమార్ పెళ్లైన కొద్ది రోజుల నుండే లక్ష్మీ ప్రియాను కట్నం కోసం వేధించడం మొదలు పెట్టాడు. పలుమార్లు లక్ష్మిప్రియపై దాడి చేసి కట్నం కోసం కొట్టడంతో రైల్వే కోడూరు లోని తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లి అక్కడే ఉంటుంది. వివాహమైన సంవత్సరానికి మగ బిడ్డకు జన్మనిచ్చిన లక్ష్మిప్రియను భర్త హేమంత్ కుమార్ అనుమానంతో వేధించేవాడు. గత నాలుగు రోజులు క్రిందట భార్య వద్దకు వెళ్లి నిన్ను బాగా చూసుకుంటానని చెప్పి కాళహస్తిలోని ఓగృహం అద్దెకు తీసుకొని జీవనం సాగిస్తున్నారు. ఈక్రమంలో రెండు రోజుల క్రితం భార్యభర్తల మధ్య వివాదం చోటు చేసుకోవడంతో భార్యపై దాడి పాల్పడ్డాడు. దాడిలో గాయపడిన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్తానని నమ్మించి పెళ్లకూరు మండలం టెంకాయతోపు గ్రామ సమీపంలోని వ్యవసాయ పొలాల వద్దకు తీసుకు వచ్చి భార్యపై స్క్రూడైవర్‌తో పొడిచి దాడి చేశాడు. ఆసమయంలో అటుగా వెళుతున్న నలుగురు యువకులు గమనించి లక్ష్మీ ప్రియ ను కాపాడారు. ఈ క్రమంలో నిందితుడు హేమంత్ అక్కడి నుంచి పరారైయ్యాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# వైకాపాలనలో అభివృద్ధికి నోచుకోని కృష్ణపట్నం గిరిజన కాలనీ సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నేత బొబ్బేపల్లివిమర్శ



**ముత్తుకూరు స్వర్ణ సాగరం మార్చి 11**

వైయస్సార్సీపి 5సంవత్సరాల పాలనలో మండలంలోని కృష్ణపట్నం గిరిజన కాలనీ ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు విమర్శించారు. మంగళవారం మండలంలోని కృష్ణపట్నం గిరిజన కాలనీ సందర్శించి స్థానికుల స్థితిగతులను సమీక్షించారు. గత పాలకులు 50 కుటుంబాలకు వాలంటీర్ను నియమించినప్పటికీ వారు గిరిజనుల పరిస్థితిని గమనించలేదన్నారు ఇప్పటికీ వారికి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు లేవని పేర్కొన్నారు. కూటమిపాలనలో గిరిజన సంక్షేమానికి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహకారంతో కృషి చేస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం సందూరి శ్రీహరి చిన్న గిరీష్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

# అంతర్జాతీయ సువార్తికుడు డాక్టర్ జాన్ వెస్లీ కి ఘన స్వాగతం



**రేణిగుంట స్వర్ణ సాగరం మార్చి 11**

అంతర్జాతీయ సువార్తికుడు డాక్టర్ జాన్ వెస్లీ కి రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. మంగళవారం విజయవాడ నుండి ఇండిగో విమానంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు ఇవాంజెలిస్ట్ ప్రదీప్, రెవరెండ్ ఫాస్టర్ సతీష్ విజయ్ కుమార్, ఫాస్టర్ సతీష్, నల్ల వెంగనపల్లి, మరియు జీవగ్రామ్ లూథరన్ చర్చి యువత చందు ప్రసన్న, నవీన్, చింటూ, ప్రేమ్, నోవా, డేవిడ్ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన రోడ్డు మార్గంలో వేలూరు సిఎంసి ఆసుపత్రి కి బయలుదేరారు.

# బాల్యం ఉండాల్సింది బడుల్లో, పనుల్లో పొలంలో కాదు అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు




**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మార్చ్ 11.**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలో జిల్లా సహాయ కార్మిక అధికారి జగదీష్ బాబు ఆధ్వర్యంలో, బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ సిఐ కత్తి శ్రీనివాసులు పరిమిషన్ తో మంగళవారం మండలంలో కొన్నిచోట్ల పర్యటించడం జరిగింది. వయస్సు 18 సంవత్సరాల లోబడి ఉన్న బాలురను , బాలికలను పనులలో పెట్టుకోవడం నేరమని, బాలికలను ఇంటి పనుల్లో పెట్టుకోవడం మరింత నేరమని దీనిని ప్రతి ఒక్కరూ గమనించి ఎట్టి పరిస్థితులలో 18 సంవత్సరాల లోపల వయస్సు ఉన్నవారిని పనుల్లో నియమించుకోవడం జరిగితే ఇది చట్టరీత్యా నేరమని దుకాణదారులకు, ఇంటి యజమానులకు వివరించడం జరిగింది. అలా ఏదైనా తెలిస్తే తమకు సమాచారం అందించాలని చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కేస్ వర్కర్ రాజేంద్రన్ తెలిపారు. సమాచారం తెలుపుటకు 8978232896 ఈ నెంబరును సంప్రదించాలని రాజేంద్రన్ కోరారు. కార్యక్రమంలో ఎన్జీవోస్ ప్రియ,కల్పన పోలీస్ స్టేషన్ హెచ్ జి రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి పార్టీ పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు జన్మదిన వేడుకలు



**ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న వృద్ధులకు నిత్యవసర వస్తువుల అందజేత రాళ్లపల్లి చిట్టి బాబు నాయుడు**

**ఐరాల, మార్చ్ 11 స్వర్ణ సాగరం**

ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు రైతు ఉపాధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు పుట్టినరోజు వేడుకలు. మంగళవారం హరిబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఐరాల మండలం పొలకల పంచాయతీ శెట్టి వారి పల్లి గ్రామం లో నిర్వహిస్తున్న సహృదయ ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్నటువంటి వృద్ధులకు కాణిపాకం శ్రీపాద గ్రూప్స్ చైర్మన్ రాళ్లపల్లి చిట్టిబాబు నాయుడు ఆధ్వర్యంలో వారికి నిత్యవసర వస్తువులు బియ్యం, సోపులు ,షాంపులు, నూనె ,కందిపప్పు, ఉప్పు, రవ్వ ,బిస్కెట్, ప్యాకెట్లు ,చక్కెర, కోడిగుడ్లు ,అరటి పండ్లు, పచ్చిశెనగపప్పు, చాక్లెట్లు, తదితర నిత్యవసర వస్తువులను అందజేశారు ,ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్నటువంటి వృద్ధులు హరిబాబు నాయుడు కి కాణిపాకం ప్రసిద్ధి వారి సుఖ సంతోషాలతో ఉండాలని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పెద్ద గొల్లపల్లి వెంకటేష్ యాదవ్, కృష్ణ యాదవ్, గిరీష్ యాదవ్ తులసి యాదవ్, కృష్ణమోహన్ యాదవ్,హరి యాదవ్, సంతోష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి: డి ఆర్ ఓ



**చిత్తూరు, స్వర్ణసాగరం,మార్చి 11**

ఆధార్ నమోదు ప్రక్రియను ఎటువంటి తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో చేయాలని సంబంధిత అధికారులను జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా సచివాలయం లోని డిఆర్ఓ ఛాంబర్ నందు ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేషన్ పై సంబంధిత శాఖల అధికారులకు డిఆర్ఓ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రతి భారతీయ పౌరునికి ఆధార్ తప్పనిసరి అని, ఆధార్ తో చాలా అంశాలు ముడిపడి ఉన్నాయని, సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపికకు ఆధార్ ప్రధానంగా ఉందని, ఆధార్ నమోదులో పొరపాట్లకు తావులేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. 2011 నుండి ఆధార్ నమోదు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నదన్నారు. జిల్లాలో మొత్తం 226 ఆధార్ నమోదు కేంద్రాలు ఉన్నాయని, అందులో 117 గ్రామ,వార్డు సచివాలయాలు, 7 ఈ – సేవా సెంటర్ లు, 9 పోస్ట్ ఆఫీసులు, 9 బి ఎస్ ఎన్ ఎల్ ఆఫీసు లు, 14 బ్యాంక్ లు, 34 వైద్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యాలయ ద్వారా ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్ డేషన్ ప్రక్రియ చేపట్టడం జరుగుతుందన్నారు. బయోమెట్రిక్ అప్ డేషన్ నిరంతర ప్రక్రియగా ఉందని 5 నుంచి 7 సం.ల మధ్య వయసులో ఒకసారి, 11నుంచి17 సం.ల వయసు మధ్యలో మరోసారి ఆధార్ అప్ డేషన్ తప్పనిసరి అన్నారు. గత 30 రోజుల నుండి 60,519 మందికి ఆధార్ నమోదు, అప్ డేషన్ ప్రక్రియ చేపట్టడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో డిఎల్డిఓ రవి కుమార్, ఎల్డిఎం హరీష్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వరి, పోస్టల్ సూపరింటెండెంట్ లక్ష్మణ్, యూ ఐ డి ఏ ఐ రీజనల్ కార్యాలయం అసిస్టెంట్ మేనేజర్ దామోదర్, డిస్ట్రిక్ట్ కొఆర్డినేటర్ మురళి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎం పి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయండి జిల్లా కలెక్టర్



**చిత్తూరు,స్వర్ణసాగరం,మార్చి 11**

ఎం పి ల్యాడ్స్ కింద మంజూరైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు.మంగళవారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో ఎంపి ల్యాడ్స్ తో చేపట్టిన పనుల పురోగతి పై పి ఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపి ల్యాడ్స్ కింద పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో రూ.3.07 కోట్లతో 59 పనులు మంజూరు కాగా రూ.2.17 కోట్లతో 48 పనులు పూర్తి చేయడమైనదని, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ శాఖ పరిధిలో రూ.75 లక్షలతో 17 పనులు మంజూరు కాగా రూ.43.58 లక్షలతో 14 పనులు పూర్తి కాబడ్డాయని, మున్సిపల్ శాఖ లో రూ.75.57 లక్షలతో 8 పనులు మంజూరు కాగా రూ.25.72 లక్షలతో 4 పనులు పూర్తి కాబడ్డాయన్నారు. వీటితో పాటు మరిన్ని శాఖలతో కలిపి మొత్తం రూ.4.84 కోట్లతో 90 పనులు మంజూరు కావడం జరిగిందని, 69 పనులు పూర్తి కాగా 59 పనులకు సంబంధించి బిల్లులు చెల్లింపు జరిగిందని, 31 పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.ఈ సమావేశానికి సి పి ఓ సాంబ శివా రెడ్డి,డ్వామా పి డి రవి కుమార్,పి ఆర్ ఎస్ ఈ చంద్ర శేఖర్ రెడ్డి, సంబంధిత డిఈ,ఈఈ లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ ముఠా జగన్ రెడ్డి ఇంటి ముందు చెయ్యాలి యువత పోరు

**కొట్టే హేమంత్ రాయల్**

**స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్**



మార్చి 12న వైఎస్సార్సీపి చేపట్టే ' యువత పోరు' కార్యక్రమం పోస్టర్ను వైసీపి దొంగల ముఠా అంతాకలిసి విడుదల చేశారు... ఫీజు రీయింబర్స్మెంటు, వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్, ఇప్పుడు నిరసనకు పిలుపునివ్వడం హాస్యాస్పదంమని టి ఎన్ ఎస్ ఎఫ్ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు కొట్టే హేమంత్ రాయల్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్వీ యూనివర్సిటీలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఐదేళ్లలో గుర్తుకు రాని రీయింబర్స్మెంటు, వసతి దీవెన జగన్కు ప్రతిపక్షంలో ఉండగా గుర్తొచ్చిందా, గతంలో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ ని విద్యా దీవెనగా మార్చి తామేదో కొత్తగా ఈ పథకాన్ని సృష్టించినట్లు సిగ్గులేకుండా జగన్ రెడ్డి ప్రచారం చేస్కున్నాడని వారు అన్నారు.2014 – 19 టీడీపీ ప్రభుత్వం లో విద్యార్థుల తరపున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసింది. కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచార్బాటంతో విద్యా దీవెన వసతి దీవెన అంటూ విద్యార్థుల్ని, వారి తల్లితండ్రుల్ని మోసం చేశాడు. ఆ ఇచ్చేది కూడా పోనీ సకాలంలో ఇచ్చాడా అంటే ఎప్పుడు ఖాతాలో ఎప్పుడు వేసావాడో తెలియదు, కళాశాల యాజమన్యాలు విద్యార్థుల్ని వేధించాయి. కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు నిలిపివేసి, పరీక్షలు రాయనీయ్యమంటూ విద్యార్థుల్ని ఇబ్బందులకు గురి చేసారని వారు గుర్తుకు చేశారు.అదే విదంగా జీవో నెంబర్ 77 తీసుకొని వచ్చింది పేద మధ్య తరగతి విద్యార్థులకు ఉన్నత విద్య ను దూరం చేసి రాష్ట్రము లో ఉన్న విశ్వ విద్యాలయంలో విద్యార్థుల సంఖ్య పడిపోవడానికి కారణమైందని వారు తెలిపారు. అలాగే గత వైస్సార్సీపీ ప్రభుత్వం లో పెండింగ్ లో ఉన్న 3480 కోట్ల ఉందని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక విడుతల వారిగా 780 కోట్ల రూపాయలు నేరుగా కళాశాల యాజమాన్యం ఖాతాలోకి జామచేసి విద్యార్థులకు ఎటువంటి సమస్య రాకుండా చూసిందని వైస్సార్సీపీ ప్రభుత్వం చేసిన తప్పును కూటమి ప్రభుత్వం సరిచేసిందని ఆ నైతిక బాధ్యత లేకుండా రేపు ఫీజు పోరు పేరుతో విద్యార్థులను వైస్సార్సీపీ పార్టీ మోసం చేస్తుందన్నారు.వైస్సార్సీపీ మార్చ్ 12 న జరిగే ఫీజు పోరు నాడే టి ఎన్ ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇచ్చే కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం టి ఎన్ ఎస్ ఎఫ్ నగర అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ,విష్ణు వర్ధన్,గంగాధర్,వెంకటేష్,బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై దాడి చేసి నిల్వను సీజ్ చేసిన సిఐ మురళి నాయుడు

**నాగలాపురం -స్వర్ణ సాగరం మార్చి 11:**



నాగలాపురం మండలం ఎస్.ఎస్.పురం పంచాయతీ హెచ్.డి.సి.కాలని సమీపంలో బీడు బంజర భూమి వద్ద ప్రభుత్వ రీచ్ నుండి తీసుకొచ్చిన ఉచిత ఇసుకను కొంత మంది ఇసుక అక్రమ రవాణా కారులు అనధికారికంగా నిల్వ ఉంచి,రాత్రి సమయాలలో తమిళనాడుకు తరలిస్తూ వస్తున్న నేపథ్యంలో,మంగళవారం సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడుకు పక్కా సమాచారం రావడంతో ఈ అనాధికారిక ఇసుక నిల్వపై దాడి చేసి సుమారు 15 యూనిట్ల ఇసుకను సీజ్ చేశారు.ఈప్రాంతాన్ని పరిశీలించిన సిఐ బృందం ఇసుక అక్రమ రవాణా గత కొద్ది కాలంగా ఇక్కడ నిర్వహిస్తున్నట్టుగా ఆనవాలు గుర్తించడంతో ఈ ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారిపై దర్యాప్తు ముమ్మరంగా కొనసాగిస్తున్నామని,సీజ్ చేసిన ఇసుక నిల్వను నాగలాపురం రెవిన్యూ అధికారులకు అప్పగించారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు సబ్ ఇన్స్పెక్టర్ రామస్వామి,నాగలాపురం సబ్ ఇన్స్పెక్టర్ సునీల్,పోలీస్ కానిస్టేబుల్స్ ఈశ్వర్ రెడ్డి,చెల్లయ్య,గుణశేఖర్,అశోక్, గ్రామ రెవెన్యూ అధికారులు మహేష్, చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

# జిల్లాలో ముమ్మురంగా ఎల్ఆర్ ఎస్, క్రమబద్ధీకరణ ప్రక్రియ

**అర్హులైన ప్రతి ఒక్కరూ 25% సబ్సిడీ వినియోగించుకుని లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**స్వర్ణసాగరం డోర్నకల్ మార్చి 11**



ప్రభుత్వం ప్రవేశపెట్టిన లే అవుట్ల క్రమబద్ధీకరణ ఎల్ఆర్ఎస్ పథకం 25% సబ్సిడీ, జిల్లాలో వేగంగా కొనసాగుతుందని, ఇంకా అర్హులైన లబ్ధిదారులు వెంటనే వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మంగళవారం తెలిపారు,జిల్లాలోని మరిపెడ, మహబూబాబాద్, మున్సిపల్ పరిధిలలో ఎల్ ఆర్ ఎస్, ఫీజు చెల్లించిన లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీని మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, నోముల రవీందర్, అందజేశారు,తొర్రూరు, డోర్నకల్, గ్రామపంచాయతీ పరిధి లలో ఆన్లైన్ ద్వారా ఫీజు చెల్లించి లబ్ధిదారులు ప్రోసిడింగ్ కాపీలను పొందుతున్నారు, మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, డోర్నకల్ మున్సిపల్ పరిధిలో ఎల్ఆర్ఎస్, వివిధ అభివృద్ధి పనులు, కేజీవిభి పాఠశాల ను తనిఖీ చేశారు, జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, అన్ని వసతి గృహాలలో క్రమం తప్పకుండా మెనూ ప్రకారం డైట్ను అందించాలని, సూచించారు,ఇప్పటికే ఎల్ఆర్ఎస్ కట్టిన వారికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ల ద్వారా సమాచారం అందించి ఈ యొక్క పథకం వినియోగించుకోవడానికి తెలియపరచడం జరుగుతుందని తెలిపారు, క్షేత్రస్థాయిలో గ్రామపంచాయతీ, మున్సిపల్ పరిధిలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఎల్ఆర్ఎస్ పథకం సబ్సిడీని వినియోగించుకోవాలని సూచించారు,

# శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో ప్రదోష పూజలు



**నాగలాపురం -స్వర్ణ సాగరం మార్చి 11:**

నాగలాపురం మండలం సురుటుపల్లిలో వెలసి ఉన్న శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పళ్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ ప్రదోషం సందర్భంగా శ్రీ నందీశ్వర స్వామికి,శ్రీ వాల్మీకేశ్వర స్వామి వారికి ఏకకాలంలో ప్రదోష పూజలు నిర్వహించారు.అభిషేకం అనంతరం స్వామి అమ్మవార్లను, ప్రదోష నందీశ్వర స్వామికి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ధూప దీప నైవేద్యములు,మహాదీపారాధనలు నిర్వహించారు.ఈ ప్రదోష పూజలకు ప్రసాదం ఉభయదారులుగా నింద్ర శ్రీనివాస మిల్క్ వ్యవస్థాపకులు, కుటుంభసభ్యులు ఉభయదాతలుగా పాల్గొన్నారు.వారికి ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.లత ఆలయ మర్యాదలతో దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదములు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక అందచేసిన కమిషన్ కు డి ఎచ్ పి ఎస్ తరుపున ధన్యవాదాలు

మడకశిర స్వర్ణ సాగరం మార్చి 11

2024 ఆగస్టు ఒకటవ తేదిన భారత అత్యున్నత న్యాయస్థానం యొక్క ప్రధాన న్యాయ మూర్తులు బృందం అరుణ్ మిశ్రా ఎస్సీ వర్గీకరణ పై ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలో ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చున్న ఇచ్చిన తీర్పు ఆధారంగా రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల తీర్పు వెలువడిన వెంటనే మా రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని బహిరంగంగా మీడియా మూలకంగా హర్షం వ్యక్తం చేస్తూ వెంటనే నిగ్గు తేల్చేందుకు ప్రత్యేకంగా కమిషన్ వేస్తామని చెప్పి అదే విధంగా 2024 నవంబర్ 15న తేదిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తరుపున రిటైర్డ్ ఐఏఎస్ రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఎస్సీ వర్గీకరణపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా రాష్ట్ర మంత తిరిగి మేధావులందరిని కలిసి అన్ని కులసంఘాల సలహాలు సూచనలను విజ్ఞప్తులను తీసుకుని ఎంతో శ్రమపడి విలువైన సమాచారాలను




సేకరించి వాటినుండి మంచి చెడులను వడపోసి రూపొందించిన నివేదికను నేడు ఆంధ్రప్రదేశ్ చిప్ సెక్రటరీ (సి ఎస్) విజయానంద్ కి అందజేసారు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ విధానం ఎస్సీ ఉప వర్గాల్లో ఆర్థిక స్వావలంబనపై కమిషన్ అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఎస్సీ ఉపకులాల నుంచి విజ్ఞప్తులు, అభ్యర్థనలు,అభిప్రాయాలను కమిషన్ సేకరించి,ఎస్సీ వర్గీకరణలో భాగంగా రిజర్వేషన్ విధానం అమలు పరిచే విధానం పై ప్రభుత్వానికి సూచనలు సలహాలను పొందు పరచి సిఫార్సు చేసింది. రాజీవ్ రంజన్ కమిషన్ తీసుకున్న సమయానికల్ల తన నివేదికను ప్రభుత్వానికి అందజేయడం పట్ల దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా నియమించిన కమిటీలు అనుకున్న సమయానికి తమ విలువైన నివ్వేధికను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అందించడం ముప్పై ఏళ్ల మాదిగ మాదిగ ఉప కులాల కల నెరవేర్చినట్లేనని అన్నారు. ఇక మిగిలిందల్ల రెండు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు పరచడమే ఆ బాధ్యత రెండు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల పై కలదన్నారు.

# విద్యాదానం అన్నింటికంటే గొప్పది...






### పరీక్షల వేళ భయాందోళన వీడాలి.
### పది విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ లు అందజేత
### అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి హరిబాబు సాయం అభినందనీయం.
### ఎటపాక ఎంఈఓ రాజులు.

**ఎటపాక, మార్చి 11** అల్లూరి జిల్లా ఈ రోజుల్లో విద్యాదానం అన్నింటికంటే గొప్పదని, మారుమూల గ్రామాల్లోని పేద, నిరుపేద విద్యార్థులను ప్రోత్సహించడం హర్షణీయమని ఎంఈఓ రాజులు అన్నారు. ఎటపాక మండలం గౌరిదేవిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్లూరి హరిబాబు సహాయంతో అందించిన ఆల్ ఇన్ వన్ గైడ్ లు పంపిణీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సరియం రాజులు హారయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల వేళ విద్యార్థులు భయాందోళన విడాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒత్తిడిని అధిగమిస్తూ ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రశ్నలకి సమాధానాలు రాయాలన్నారు. పరీక్ష హాలులో ఏదైనా ఇబ్బంది ఉంటే వెంటనే ఇన్విజిలేటర్ కి చెప్పాలన్నారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. హరిబాబు అందిస్తున్న సేవలు కొనియాడారు. విద్యార్థులకు ఎల్లప్పుడూ తనవంతుగా సహకరిస్తున్నారు అన్నారు. గత ఏడాది పది విద్యార్థులకు అదనపు తరగతులు నిర్వహిస్తున్న సమయంలో స్నాక్స్ అందించారన్నారు. ఈ సంవత్సరం పాలు అందించారని,వాటితో ఇచ్చిన ఆల్ ఇన్ వన్ గైడ్ లు విద్యార్థులకు ఎంతో దోహదపడతాయన్నారుఅనంతరం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ లు అందజేశారు. ఇందులో భాగంగా హెూలీ స్పిరిట్ కార్యదర్శి దారా రవి గౌరీదేవిపేట ఎస్సీ బోయ్స్ హాస్టల్ వార్డెన్ పవన్ కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో హెూలీ స్పిరిట్ కార్యవర్గ సభ్యుడు ములకలపల్లి రమేష్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు రూ.15.26 కోట్లు మంజూరు చేయండి

### కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి



**.ఏలూరు మార్చి 11::** ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి, నూజివీడు ట్రిపుల్ ఐటిలో మౌలిక వసతుల కల్పనకు రూ.15.26 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ కు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు దిల్లీలోని శ్రమశక్తి భవన్లో కేంద్రమంత్రి మనోహర్ లాల్ ను ఎంపీ మహేష్ కుమార్ మంగళవారం కలిసి వినతి పత్రం అందజేశారు. చుట్టుపక్కల ఐదు జిల్లాల పరిధిలోని రోగులకు సేవలందిస్తున్న ఏలూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్)కు అత్యవసర వైద్య పరికరాలు సమకూర్చడం కోసం పవర్ గ్రిడ్ నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.3.09 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. ఇటీవల ఆసుపత్రిని సందర్శించిన సందర్భంగా రోగులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి వీలుగా కీలకమైన వైద్య పరికరాలను కొనుగోలు చేయాల్సి ఉందని ఎంపీ మహేష్ కుమార్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నూజివీడు ట్రిపుల్ ఐటీలో అకడమిక్ లాబొరేటరీలను సమకూర్చడానికి ఎన్టిపిసి నుంచి సిఎస్ఆర్ నిధులు రూ.12.17 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి విన్నవించారు. ప్రయోగశాలల్లో పరికరాలు లేకపోవడం, విశ్వవిద్యాలయం స్థాపన సమయంలో అందించిన పరికరాలు 90 శాతం వాడుకలో లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రికి వివరించారు. కొత్త పరికరాలను సమకూర్చడం కోసం ఆయా విభాగాలకు విద్య, ఆరోగ్య సంరక్షణ, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చే ఎన్టిపిసి నుంచి రూ.12.17 కోట్లు సిఎస్ఆర్ నిధులు మంజూరు చేయాలని ఎంపీ విన్నవించారు. తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.

# కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను కలిసిన ఎంపీ మహేష్ కుమార్



**ఏలూరు, మార్చి 11: :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా లోక్ సభ నుంచి మంగళవారం బయటకి వస్తున్న సమయంలో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాను ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కలిశారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తన నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర హెూం మంత్రికి వివరించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా .. ఎంపీ మహేష్ కుమార్ కు హామీ ఇచ్చారు.

# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి



### బోడసకుర్రు సర్పంచ్ విజయలక్ష్మి పిలుపు

**అమలాపురం మార్చి,11 :** పిఠాపురం లో ఈనెల 14న జరగబోవు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు మన గ్రామం నుండి భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బోడసకుర్రు సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి పిలుపునిచ్చారు. బోడసకుర్రు రామాలయం వద్ద జనసేన గ్రామకమిటి రోళ్ల శ్రీను ఆధ్వర్యంలో జనసేన నాయకుల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించి ఆవిర్భావ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం సర్పంచ్,పలువురు జనసేన నాయకులు ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటింటికీ వెళ్లి జనసేన పార్టీ ఆవిర్భావ సభకు జనం తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల ఈశ్వరరావు,పొట్టుపోతు దుర్గా రావు, రొక్కాల నాగేశ్వరరావు, అడపా సాయిబాబు, గంట్రోతు రాజు, ఈతకోట వెంకట రమణ, పినిశెట్టి రామకృష్ణ, ముత్యాల అజయ్ రామారావు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## చలో పిఠాపురం సభకు వేలాదిగా తరలి రావాలి

### ఎమ్మెల్యే చిర్రి



**జీలుగుమిల్లి, మార్చి-11, :** ఈనెల 14వ తేదీ పిఠాపురంలో జరగనున్న జనసేన ఆవిర్భావ వేలాదిమంది తరలిరావాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జన సైనికులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని బర్రింకలపాడు ఆయన క్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ ఈనెల 14 జరగనున్న ఆవిర్భావ సభకు రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున జనసైనికులు తరలివస్తున్నారని అన్నారు. పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి అయ్యాక పెద్ద ఎత్తున కేంద్రం నుండి నిధులు రాబట్టి పాడైపోయిన అన్ని గ్రామీణ రహదారులను తారు రోడ్లు గా మారుస్తున్నారని అన్నారు. జనసేన పార్టీ నిరుపేదల కోసం, వారి అభివృద్ధి కోసం పనిచేసే ఏకైక పార్టీ అన్నారు. ప్రజలంతా పవన్ కళ్యాణ్ పరిపాలన విధానాన్ని చూసి హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఈ ఆవిర్భావ సభకు చింతలపూడి, గోపాలపురం, పోలవరం నియోజకవర్గాల నుండి 10000 పైచిలుకు జనసైనికులు తరలివస్తున్నారని అన్నారు. వీరి కోసం 300 కార్లు, 25 బస్సులు పిఠాపురం తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు మండల జనసేన పార్టీ అధ్యక్ష ఉపాధ్యక్షులు ములిశెట్టి యుగంధర్, నూకల వినోద్ కుమార్, మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పీఈఎస్ డాక్టర్లచే విద్యాసామగ్రి పంపిణీ



వి.కోటస్వర్ణ సాగరం మార్చి:1

చిత్తూరు జిల్లా వి.కోట మండల పరిధిలోని గోవిందనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పీ ఈ ఎస్ వైద్యురాలు సిరిచందన విద్యాసమగ్రిని పంపిణీ చేశారు. మంగళవారం ఉదయం పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిరిచందన మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రారంభంకాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని తీసుకోవాల్సిన ఆహారం, ఉదయాన్నే నిద్రలేచి చదవడం, ధ్యానం , మెమరీ టెక్నిక్స్ వంటి విషయాలపై అహగాహన కల్పించారు. విద్యార్థులలో మండల స్థాయి ర్యాంకు సాధిస్తే అమూల్యమైన బహుమతులను అందిస్తామని వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.ప్రమీల ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# చావా చిత్రాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి

విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి ఆధ్వర్యం లో ఛత్రపతి శంభాజీ మహారాజ్ బలిదాన్ దివస్ పురస్కరించుకొని శ్రీకాళహస్తి పట్టణం లో ఉన్న ఆర్ఆర్ పిక్చర్ ప్యాలస్ లో ఛత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చావా చిత్రాన్ని ప్రదర్శించడం జరిగింది. విశ్వ హిందూ పరిషత్ శ్రీకాళహస్తి సంయోజక్ శశాంక్ మాట్లాడుతూ శంభాజీ మహారాజ్ యొక్క జీవితాన్ని వారి త్యాగాని ప్రజలందరూ గుర్తు పెట్టుకొని దేశ భక్తులుగా మారాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్.బీజేపీ పూర్వ జిల్లా అధ్యక్షులు చంద్రప్ప బజరంగ్దళ్ గూడూరు జిల్లా అధ్యక్షులు శాండీల్య, విశ్వ హిందూ పరిషత్ కార్యకర్తలు పాడిరి సుబ్రహ్మణ్యం గ సతీష్, కిషోర్, సురేష్, శివ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ గా సోము వీర్రాజు ఎంపికపై బీజేపీ రాష్ట్ర మహిళా నేత రాజ్యలక్ష్మి హర్షం

**అమలాపురం, మార్చి,11 :** బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు కూటమి తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక కావడం పట్ల బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా స్పెషల్ ఇన్వైట్ యనమదల రాజ్యలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం లో ఆమె స్వగృహం వద్ద మంగళవారం మాట్లాడుతూ సోము వీర్రాజు బీజేపీ పార్టీకి చేసిన సేవలు అమూల్యమైనవి అని అన్నారు. ఆయన రెండో సారి ఎమ్మెల్సీ కావడం చాలా ఆనందంగా వుందని అన్నారు.

# వరల్డ్ కన్స్యూమర్ డే వారోత్సవాలు ప్రారంభం చేసిన కోకో ఫెడ్

**అమలాపురం, మార్చి,11 :** కోనసీమ కన్స్యూమర్ ఆర్గనైజేషన్ ఫెడరేషన్ ప్రశ్నించడం వల్లనే వినియోగదారునికి న్యాయం జరుగుతుందని గన్నవరం గ్రేస్ డిగ్రీ కళాశాలలో జరిగిన వరల్డ్ కన్స్యూమర్ డే సమావేశం లో కోకో ఫెడ్ చైర్ పర్సన్ అరిగెల బలరామ మూర్తి అన్నారు. వినియోగదారులు సంఘటితమై పోరాడితేనే తమ హక్కులను కాపాడుకోవాలని కోకో ఫెడ్ కార్యదర్శి ఆదిత్య కిరణ్ చెప్పారు. వైద్యం లో మెడికల్ మాఫియా సమాజాన్ని పట్టి పీడిస్తుందని గన్నవరం వినియోగదారుల సంఘం అధ్యక్షుడు నల్లా పెద్ద కాపు చెప్పారు. గ్రేస్ కాలేజీ సెక్రటరీ చరణ్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు జరిగే అన్యాయాలను, అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి న్యాయం పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి.వెంకట్, మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజం నిర్మిద్దాం

### వ్యాధిగ్రస్తులకు దుస్తులు, పండ్లు పంపిణీ
### అన్ని కుటుంబాలకు ఉచితంగా కుళాయి కనెక్షన్
### సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్

**రామచంద్రపురం, :** సమాజంలో మనిషై పుట్టిన ప్రతి ఒక్కరు సాటి మనిషికి సహాయం చేయాలని, అపుడే ఆత్మ సంతృప్తి కలుగుతుందని, అందుకే మానవ సేవే -మాధవ సేవగా పెద్దలు చెబుతారని "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్" చైర్మన్, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. రామచంద్రపురం సువార్త పేటలో కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా అంగవైకల్యం, నివారణ మరియు చికిత్స కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అన్ని జన్మల్లో మానవ జన్మ అతి పవిత్రమైనదని, కష్టంలో, ఆపదలో ఉన్న సాటి వారికి సహాయం చేయడంలో ఎంతో ఆత్మ సంతృప్తి కలుగుతుందని అన్నారు. కుష్టు వ్యాధి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## రూ.16 కోట్ల విలువైన.. 4 లగ్జరీ ఫ్లాట్‌లను అమ్మేసిన ప్రియాంక చోప్రా!

బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనస్ ముంబైలోని ఆంధేరి వెస్ట్‌లో ఉన్న తన నాలుగు లగ్జరీ ఫ్లాట్‌లను రూ. 16.17 కోట్లకు అమ్మేసింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వార్తలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. ఇక ప్రియాంక అమ్మిన అపార్ట్‌మెంట్‌లు లోఖండ్‌వాలా కాంప్లెక్స్‌లోని ఒబెరాయ్ స్కై గార్డెన్స్‌లో ఉండగా.. ఇందులో మూడు ఫ్లాట్‌లు 18వ అంతస్తులో, ఒకటి 19వ అంతస్తులో ఉన్నట్లు సమాచారం. ఇక ప్రియంకా చోప్రా మార్చి 03న ఈ ఫ్లాట్‌లను అమ్మినట్లు ఆర్కిటెక్చరల్ డైజెస్ట్ ఇండియా అనే సంస్థ వెల్లడించింది. ముంబైలోని సంపన్నుల కుటుంబం అయిన సచ్‌దేవ కుటుంబ సభ్యులు ఈ ఫ్లాట్‌లను కోనుగోలుచేసినట్లు తెలుస్తుంది. 18వ అంతస్తులో ఉన్న మొదటి మూడు ఫ్లాట్‌లను వరుసగా.. రూ. 3.45 కోట్లు, రూ. 2.85 కోట్లు, రూ. 3.52 కోట్లకు అమ్మిన ప్రియాంక 19వ అంతస్తులో ఫ్లాట్‌ని రూ.6.35 కోట్లకు అమ్మింది.



ఇక ఈ నాలుగు ఫ్లాట్‌లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మొత్తం రూ. 83 లక్షలు చెల్లించినట్లు సమాచారం. బాలీవుడ్‌లో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన ప్రియాంక అనంతరం హాలీవుడ్‌కి షిఫ్ట్ అయ్యింది. అయితే హాలీవుడ్ సింగర్ అయిన్ నిక్ జోనస్‌ని 2018లో వివాహం చేసుకున్న అనంతరం అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లోనే సెటిల్ అయ్యింది ప్రియాంక. అయితే తాను అమెరికాలో ఉన్న కూడా ఇండియాలో తన బిజినెస్‌ను అప్పుడప్పుడు చూసుకోవడానికి వస్తూ ఉంటుంది. 2023లో కూడా ప్రియాంక ఆంధేరిలో ఉన్న తన రెండు పెంట్ హౌజ్‌లతో పాటు ఒక కమర్షియల్ ప్రాపర్టీని రూ. 13 కోట్లకు అమ్మివేసింది. సినిమాల విషయానికి వస్తే ప్రస్తుతం ఈ భామ తెలుగు చిత్రంలో నటిస్తుంది. ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా వస్తున్న ఈ చిత్రంలో ప్రియాంక హీరోయిన్‌గా నటిస్తుంది. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ ఒడిషాలో జరుపుకుంటుంది.

# ‘జాక్’ ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న చిత్రం ‘జాక్ – కొంచెం క్రాక్’. ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్‌ను రిలీజ్ చేశారు. ‘పాబ్లో నెరుడా’ అంటూ హుషారుగా సాగే ఈ ఫస్ట్ సింగిల్‌ను వనమాలి రచించారు. అచ్చు రాజమణి బాణీ ఎంతో క్యాచీగా ఉంది. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అట్రాక్షన్‌గా నిలిచింది. బెన్నీ దయాల్ వాయిస్ అద్భుతంగా కుదిరింది. సిద్ధు జొన్నలగడ్డకు జోడిగా ఈ చిత్రంలో వైష్ణవి చైతన్య నటించారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ మీద బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.



# స్టేజ్ మీద హీరోయిన్ అసహనం

ఈ నెలలో రిలీజవుతున్న క్రేజీ చిత్రాల్లో ‘దిల్ రుబా’ ఒకటి. ‘క’ లాంటి సూపర్ హిట్ తర్వాత కిరణ్ నటించిన చిత్రం కావడంతో దీనిపై మంచి అంచనాలే ఉన్నాయి. మార్చి 14న ఈ చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ఈ రోజే ట్రైలర్ లాంచ్ చేసింది చిత్ర బృందం. దానికి మంచి స్పందనే వస్తోంది. ‘అర్జున్ రెడ్డి’ని పోలిన క్యారెక్టరైజేషన్‌తో కిరణ్ ఆకట్టుకున్నాడు. హీరోయిన్ రుక్సర్ థిల్లాన్ కూడా మెప్పించింది. ఐతే ఈ సినిమా ట్రైలర్ లాంచ్ కార్యక్రమంలో రుక్సర్ స్టేజ్ మీద మాట్లాడిన మాటలు చర్చనీయాంశం అయ్యాయి. ఈ ఈవెంట్లో కొందరు తనను అభ్యంతరకర రీతిలో ఫొటోలు తీయడం ఆమెకు నచ్చలేదు. ఈ విషయం మీద కొంచెం అసహనంతోనే మాట్లాడింది రుక్సర్. తాను అన్ కంఫర్టబుల్‌గా ఉన్నానని చెప్పినా వినకుండా కొందరు ఫొటోలు తీసినట్లు రుక్సర్ వెల్లడించింది. స్టేజ్ మీద టీంతో కలిసి ఫొటోలకు ఫోజులు ఇచ్చినా సరే.. కొందరు మాత్రం అభ్యంతరకర యాంగిల్స్‌లో ఫొటోలు తీశారని రుక్సర్ తెలిపింది. ఇది గమనించి తాను వారించానని.. చాలా మంచిగానే వాళ్లకు ఫొటోలు తీయొద్దని చెప్పానని.. అయినా ఆగకుండా ఫొటోలు తీశానని రుక్సర్ తెలిపింది. ‘దిల్ రుబా’లో ప్రేమ గురించి ఎంతో బాగా చెప్పిన సినిమా అని.. తాను కూడా అందరితో ప్రేమగానే మాట్లాడతానని.. అయినా సరే వద్దని వారించినా వినకుండా ఫొటోలు తీయడం ఏంటని రుక్సర్ ఆవేదన వ్యక్తం చేసింది.




### రెడ్ డ్రెస్‌లో శృతిహాసన్..

## ఈ బ్యూటీ అందాలకు ఫిదా అవ్వాల్సిందే!

అందాల ముద్దుగుమ్మ, స్టార్ సీనియర్ హీరో కుమార్తె శృతిహాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అనగనగా ఓ ధీరుడు సినిమాతో చిత్రపరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ ముద్దుగుమ్మ, అనతికాలంలోనే స్టార్ స్టేటస్ అందుకుంది. ఈ మూవీ తర్వాత శృతిహాసన్ చేసిన ప్రతీ సినిమా హిట్ అందుకుంది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సరసన గబ్బర్ సింగ్ సినిమాలో నటించి ఈ బ్యూటీ మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ సినిమా తర్వాత ఈ అమ్మడుకు అనేక అవకాశాలు వచ్చాయి. వచ్చిన ప్రతి ఆఫర్‌ను అందిపుచ్చుకొని, స్టార్ హీరోయిన్‌గా టాలీవుడ్‌నే షేక్ చేసింది ఈ బ్యూటీ. ఇక రీసెంట్‌గా ప్రభాస్ సలార్ మూవీలో నటించి పాన్ ఇండియా స్టార్ అయిపోయింది. ప్రస్తుతం ఈ అమ్మడు నాలుగు సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఈ బ్యూటీ ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ వరస ఫొటో షూట్స్‌తో తన అభిమానుల మనసు దోచేస్తుంటుంది. తాజాగా ఈ చిన్నది రెడ్ కలర్ డ్రెస్‌లో తన అందాలతో కుర్రకారుకు విందు భోజనం పెట్టింది. ఎప్పుడూ, ఎక్కువగా బ్లాక్ డ్రెస్‌లో కనిపించే ఈ బ్యూటీ. తాజాగా రెడ్ కలర్ డ్రెస్‌లో పలు ఫొటోలకు ఫోజులిచ్చింది. అందులో శృతిహాసన్ చాలా అందంగా కనిపించింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక నటనతోనే కాకుండా శృతిహాసన్ సింగర్‌గా కూడా తన సత్తాచాటుతోంది. చాలా సినిమాల్లో ఈ బ్యూటీ పాటలు పాడి, తనకంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది.





# రంగస్థలం జంట రిపీట్ ?

బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న ఆర్సి 16 షూటింగ్ శరవేగంగా జరుగుతుండటంతో సుకుమార్ తో ప్లాన్ చేసుకున్న ఆర్సి 17 పనులు వేగవంతం చేశారు. ప్రస్తుతం క్యాస్టింగ్ మీద దృష్టి పెట్టిన టీమ్ హీరోయిన్ గా ఎవరిని తీసుకోవాలనే దానిమీద మల్లగుల్లాలు పడుతోందని సమాచారం. ఒక ఆప్షన్ గా సమంత పేరుని పరిశీలిస్తున్నట్టు తెలిసింది. ఈ ముగ్గురి కాంబోలో రంగస్థలం ఎంత పెద్ద బ్లాక్ బస్టరో మళ్ళీ చెప్పనక్కర్లేదు. చిట్టిబాబు, రామలక్ష్మి కెమిస్ట్రీని క్లాసు మాస్ తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేశారు. ఆ మాటకొస్తే ఈ జంటను మరిపించే మేజిక్ మరో దర్శకుడు చరణ్ కు ఇవ్వలేదు. అందుకే సామ్ అయితే ఎలా ఉంటుందనే కోణంలో సుకుమార్ సీరియస్ గా ఆలోచిస్తున్నారట. కాకపోతే సినిమాలు చేయడం తగ్గించేసిన సమంత బ్రాండ్ ప్యాన్ ఇండియా స్థాయిలో ఏ మేరకు ఉపయోగపడుతుందనేది విశ్లేషించుకోవాలి. పుష్పలో ఐటెం సాంగ్, సిటాడెల్ వెబ్ సిరీస్ ద్వారా పాపులారిటీ విషయంలో సామ్ ముందంజలోనే ఉంది కానీ ప్రస్తుతం కథల ఎంపికలో ఆచితూచి అడుగులు వేస్తోంది. ఒకవేళ నిజంగా సుకుమార్ అడిగితే మాత్రం నో అనకపోవచ్చు. ప్రస్తుతానికీ వార్త చక్కర్లయితే కొడుతోంది కాబట్టి సుకుమార్ మనసులో ఎవరున్నారో ఆయనగా చెబితే తప్ప ఇప్పట్లో బయటికి రాదు. మరో ఆప్షన్ గా రష్మిక మందన్నని చూస్తున్నారట కానీ ఎంతమేరకు నిజమవుతుందో చెప్పలేం. ఇప్పటికైతే సుకుమార్ తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ పనుల్లో బిజీగా ఉన్నాడు.